GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 239 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 24-02-2025 | పేజీలు : 3

బంగారు గోపురాన్ని ఆవిష్కరణ

స్వామికి అంకితం చేసిన సీఎం రేవంత్

టి మీడియా,ఫిబ్రవరి 23,యాదగిరి గుట్ట :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని గోపురాన్ని స్వామివారికి అంకితం చేశారు. ఆగమ శాస్త్రం ప్రకారం వేదపండితులు నిర్ణయించిన సుమూర్తాన మహా కుంభాభిషేక సంప్రోక్షణ జరిగింది.వానమామలై మఠం పీఠాధిపతులు రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో పూజాది కార్యక్రమాల మధ్య ముఖ్యమంత్రి బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించారు. లక్ష్మీనరసింహ స్వామికి ముఖ్యమంత్రి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. అంగరంగ వైభవంగా సాగిన ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నల్లగొండకు నీటి వనరులు

శ్రీశైలం సొరంగ మార్గం వెనుక కథ

- 1978లో ప్రతిపాదనలు
- 2007లో పనులు ప్రారంభం

టి మీడియా, ఫిబ్రవరి 23, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :

ఎస్ఎల్‌బీసీ సొరంగం మార్గంలో జరిగిన ప్రమాదంతో ఈ ప్రాజెక్టు ఒక్కసారిగా వార్తల్లో నిలిచింది. ఈ ప్రమాదంలో ఎనిమిది చిక్కుకుపోయారు. ఈ ప్రాజెక్టును ఎందుకు చేపట్టారు, అసలు ఉద్దేశం ఏమిటి, పనులు ఎప్పుడు ప్రారంభమయ్యాయి, పనులు పూర్తయితే ఎవరికి లాభం చేకూరుతుంది వంటి విషయాలు తెలుసుకుందాం..

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా తెలంగాణ ప్రాంతంతో పాటు ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు తగినంత నీటి వనరులు రావడం లేదని విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి. దీనిపై అప్పటి ప్రభుత్వాల్లో ప్రతిసారి ప్రతిపక్షం నుంచి సభ్యులు చర్చ చేసేవారు. నాగార్జునసాగర్‌కు ప్రత్యామ్నాయంగా శ్రీశైలం నుంచి నీటిని తీసుకువచ్చే ప్రతిపాదనలపై చర్చించాలని డిమాండ్స్ వెల్లువెతాయి. ఈ క్రమంలో 1978లో టి అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెనుకబడిన ప్రాంతాల ఇరిగేషన్ మీద చర్చ జరిగింది. దీంతో ఆనాటి ఇరిగేషన్ మంత్రి సుధాకర్ రావు నేతృత్వంలో శ్రీశైలం నుంచి నీటిని అందించడానికి సాధ్యాసాధ్యాలపై ఒక టెక్నికల్ కమిటీ వేశారు. ఈ టెక్నికల్ కమిటీ సర్వే జరిపిన అనంతరం శ్రీశైలం నుంచి మూడు లక్షల ఎకరాలకు టన్నెల్ ద్వారా నీరు అందించవచ్చని రిపోర్టును ప్రభుత్వానికి అందజేసింది.ఈ రిపోర్టులోనే శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగాన్ని 9 మీటర్ల వ్యాసంతో 45 కిలోమీటర్ల పొడవున 300 నుంచి 500 మీటర్ల దిగువన కొండలలో తవ్వాల్సి వస్తుందని ప్రతిపాదన చేశారు. దీని ఆధారంగానే శ్రీశైలం ఎడమ గట్టు నుండి సొరంగ మార్గం తెరపైకి వచ్చింది.

సొరంగ మార్గం ద్వారా నల్లగొండ కు నీరు

శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా నల్లగొండ జిల్లాకు నీరు తీసుకురావడానికి 1979లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది. దీనితో నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం అక్కంపల్లి వద్ద సీఎం టంగుటూరి అంజయ్య హెడ్ రెగ్యులేటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే శ్రీశైలం సొరంగం మార్గం తవ్వకం పైన పెద్ద చర్చ జరిగింది. శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ మీదుగా తోవ్వాల్సిన సొరంగం పనులు అంత ఈజీగా కావు అనే విషయం గుర్తించారు. సొరంగ మార్గం ద్వారా నీరు తీసుకోవాలంటే కనీసం 20 సంవత్సరాలు అయినా సమయం తీసుకోవచ్చని ఒక అంచనా వేశారు. అప్పటివరకు నల్గొండ జిల్లాకు సాగు తాగునీటికి ఇబ్బంది ఉంటుందని భావించి తాత్కాలికంగా మరో ప్రతిపాదన తెరపైకి తీసుకువచ్చారు. సొరంగ మార్గం పూర్తయ్యేలోపు నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ నుంచే నీటిని ఎత్తిపోయడంపైన చర్చ చేశారు.

జల ఉద్యమాలు..

ఈ క్రమంలో 1983లో అధికారంలోకి వచ్చిన ఎన్టీ రామారావు ప్రభుత్వం.. సొరంగమైన.. లిఫ్ట్ అయిన.. అక్కంపల్లి కీలకపాయింట్ కావడం వల్ల అక్కంపల్లి నుండి కాలువ తవ్వడానికి అదే ఏడాది మే నెలలో శంకుస్థాపన చేశారు. ఈ సమయంలోనే ఆంధ్రకు నీళ్లు అందించే శ్రీశైలం కుడి గట్టు కాలువతో పాటు నల్గొండ జిల్లాకు సంబంధించిన ఎడమ గట్టు కాలువను కూడా పూర్తి చేస్తానని ఎన్టీ రామారావు ప్రకటించారు. అప్పటికే 1982 జులై 29న రూ. 482 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలన ఉత్తర్వులు ఇచ్చారు. 1983 నుంచి 1989 వరకు రూ. 45 కోట్ల ఖర్చుతో కొంత భూసేకరణతో పాటు కొంత మేర ప్రధాన కాలువ పనులను కూడా చేపట్టారు. ఆ తర్వాత 1994 వరకు పనులు నత్తనడక సాగాయి. దీంతో నల్గొండ జిల్లాలో జరుగుతున్న అన్యాయంపై అప్పటికే జిల్లాలో జల ఉద్యమాలు ఉధృతమయ్యాయి. జలసాధన సమితి పేరుతో దుచ్చెర్ల సత్యనారాయణ తో పాటు ఎంతోమంది ఉద్యమకారులు రోడ్ల పైకి వచ్చారు. ఫ్లోరైడ్ విముక్తి పోరాటం కూడా ఉధృతం అందుకుంది . ప్రభుత్వాలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది.

పుట్టంగండి వద్ద ఎత్తిపోతల పథకం తెరపైకి

ఈ నేపథ్యంలోనే సొరంగం మార్గం ప్రతిపాదన పక్కనపెట్టి తాత్కాలిక పద్ధతిలో పుట్టంగండి వద్ద ఎత్తిపోతల పథకం తెరపైకి వచ్చింది. సాగర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి నీటిని నాలుగు మోటర్ల ద్వారా పుట్టంగండి సిస్టర్న్‌లోకి ఎత్తిపోసే పథకానికి రూపకల్పన చేశారు. అక్కడినుండి కామన్ పాయింట్ అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు ఓపెన్ కెనాల్ ద్వారా నీటిని తరలించేందుకు డిజైన్ చేశారు. 1998-99 సంవత్సరం ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 1260 కోట్లుగా రూపొందించారు. ఇందులో 2003 నాటికి రూ. 562 కోట్లు ఖర్చు



చేసి తాత్కాలిక పద్ధతిలో ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేశారు. ప్రధాన డిస్ట్రిబ్యూషన్ కాల్వలు, భూసేకరణ ఇతర పనులు పెండింగ్‌లో ఉన్నాయి. సాగర్ బ్యాక్ వాటర్ నుంచి పుట్టంగండి ఎత్తిపోతల ద్వారా అక్కంపల్లి రిజర్వాయర్‌ను నింపి అక్కడి నుంచి పానగల్ ఉదయం సముద్రం వరకు ప్రధాన కాల్వ ద్వారా నీటిని తరలించారు.

2004లో సొరంగ మార్గానికి శ్రీకారం

ఇదే సమయంలో అక్కంపల్లి రిజర్వాయర్ నుంచి హైదరాబాద్ జంట నగరాలకు కూడా తాగునీటి కోసం ప్రత్యేకంగా పైప్ లైన్లు వేసి నీరు అందిస్తున్నారు. అయితే ఈ ఎత్తిపోతల పథకం నిర్వహణ భారీ వ్యయంతో కూడినది కావడంతో శాశ్వత ప్రాతిపదికన శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ సొరంగం డిమాండ్ అలాగే ఉంటూ వచ్చింది. ఉమ్మడి నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగు తాగునీటి సమస్య పరిష్కారం కావాలంటే ఈ సొరంగ మార్గమే కీలకం అని జిల్లా ప్రజలు ఉద్యమించారు. దీనితో తప్పనిసరి పరిస్థితుల్లో 2004లో అధికారంలోకి వచ్చిన అప్పటి వైఎస్ఆర్ సర్కార్ శ్రీశైలం సొరంగ మార్గానికి శ్రీకారం చుట్టింది. 2005 ఆగస్టు 11న పరిపాలన అనుమతులు ఇచ్చి 2006లో పనులకు శంకుస్థాపన చేసి 2007లో పనులు ప్రారంభించింది. మొత్తం 43.93 కిలోమీటర్ల ప్రధాన సొరంగాన్ని తవ్వాల్సి ఉండగా నేటికీ 34.71 కిలోమీటర్లు పూర్తి అయింది. మిగతా 9.56 కిలోమీటర్ల సొరంగం పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం శ్రీశైలం వైపు ఉన్న ఇన్ లేట్ నుంచి నాలుగు రోజుల కిందట పనులు మొదలు పెట్టగా శనివారం ఉదయం భారీ ప్రమాదం చోటుచేసుకుంది.

ప్రాజెక్టు విశేషాలు..

ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 4 లక్షల పదిహేను వేల ఎకరాలకు సాగునీరు, 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీటి కోసం రూపకల్పన.రెండు సొరంగా మార్గాలతో పాటు పలు రిజర్వాయర్లు ఓపెన్ కెనాల్ ద్వారా అక్కంపల్లికి శ్రీశైలం నుంచి గ్రావిటీ ద్వారా నీటి తరలింపు.అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఇప్పటికే ఉన్న ఎంఆర్పీ ప్రధాన కాలువ ద్వారా సాగు, తాగునీరు సరఫరా.ప్రాజెక్టు తొలి అంచనా వ్యయం 2813 కోట్ల రూపాయలు.తాజాగా పెంచిన అంచనా వ్యయం 4637.75 కోట్లు.ఇప్పటివరకు పూర్తయిన పనుల విలువ 2,689.47 కోట్లు .ఇంకా జరగాల్సిన పనుల విలువ 1948 కోట్లు.ప్రాజెక్టు పరిపాలన అనుమతులు 2005 ఆగస్టు 11.జేపీ అసోసియేట్స్ తో ఒప్పందం జరిగింది 2005 ఆగస్టు 28.శ్రీశైలం రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి దోమల పెంట వద్ద ఇన్‌లెట్‌తో మొదలై నాగర్ కర్నూలు జిల్లా మన్నేవారి పల్లి వద్ద అవుట్లెట్తో ప్రధాన సొరంగం ముగుస్తుంది .దీని పొడవు 43.93 కిలోమీటర్లు. ఇప్పటివరకు 34.71 కిలోమీటర్లు పూర్తయింది.రెండో సొరంగం 7.13 కిలోమీటర్లు. ఇది బ్లాస్టింగ్ పద్ధతిలో ఇప్పటికే మొత్తం పూర్తయింది.

---

24 అంశాలపై

చర్చకు కూటమి రె'ఢీ"

- బడ్జెట్ సమావేశాలపై సర్వత్రా ఆసక్తి
- 3 వారాల పాటు నిర్వహించే యోచన

టీ మీడియా, ఫిబ్రవరి 23, అమరావతి :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. సోమవారం నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధం చేసింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించాక సభ వాయిదా పడనుంది. అనంతరం జరిగే శాసనసభ సలహా కమిటీ సమావేశం లో అసెంబ్లీ ఎన్నిరోజులు నడపాలన్నది నిర్ణయించనున్నారు. ఎన్నికల హామీల అమలుకు ప్రాధాన్యం ఇస్తూ ఈ నెల 28వ తేదీన 2025-26వార్షిక బడ్జెట్‌ను ఉభయ సభల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. దాదాపు 3 వారాల పాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.15% వృద్ధి సాధనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉదయం 10 గంటలకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. గత ఎనిమిది నెలల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతి, అందిస్తున్న సంక్షేమం, 2047 లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు తదితర అంశాలపై గవర్నర్ ప్రసంగం ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 28వ తేదీన 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్?ను చట్టసభలకు సమర్పించనున్నారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లుగా బడ్జెట్ రూపకల్పన చేసినట్లు సమాచారం. 15% వృద్ధి సాధనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. కిందటి ఏడాది సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడంతో తొలుత ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్?ను పాత ప్రభుత్వం సభకు సమర్పించింది.రాష్ట్ర నావకు ఒక దిక్సూచిలా బడ్జెట్: ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు, అప్పులు ఇతరత్రా అంశాల కారణంగా మరో నాలుగు నెలల కాలానికి ఓట్ ఆన్ అకౌంట్?ను సమర్పించింది. రాష్ట్ర నావకు ఒక దిక్సూచిలా నిలిచి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను, అభివృద్ధిని గాడిన పెట్టడంలో ఈ నెల 28న ప్రవేశపెట్టే పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ ఎంతో కీలకం కానుంది. ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు, మేనిఫెస్టోలో అంశాలకు ఈ బడ్జెట్?లో స్థానం కల్పించాల్సి ఉన్నందున, అందుకు తగ్గట్టుగా దీనిని రూపొందించినట్లు తెలుస్తోంది. హామీల అమలుకు తగ్గట్టుగా వనరుల సమీకరణ ఇక్కడ కీలకం కానుంది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది.

కేంద్ర పథకాలను వీలైనంతగా వినియోగించుకుని: ముఖ్యమంత్రి ఆర్థికశాఖ అధికారులతోను, ఆర్థిక మంత్రితోను బడ్జెట్ రూపకల్పనపై ఇప్పటికే పలుమార్లు సమావేశమయ్యారు. ఆ తర్వాత ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్ని ప్రభుత్వశాఖలకు సంబంధించిన మంత్రులు, ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో బడ్జెట్ ప్రతిపాదనలపై కూలంకషంగా చర్చించారు. ఆయా శాఖల్లో వారి ప్రాధాన్యాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక చిత్రం పరిమితులు ప్రకారం బడ్జెట్ రూపకల్పన చేసినట్లు సమాచారం. శాఖల వారీగా వారి ప్రాధాన్యాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ఆర్థిక చిత్రం పరిమితులు కూడా తెలుపుతూ ఎన్నికల హామీల ప్రకారం బడ్జెట్ రూప కల్పన, అందుకు తగ్గట్టుగా కేటాయింపులు ఉండనున్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రాయోజిత పథకాలను వీలైనంతగా వినియోగించుకుని కేంద్రం నుంచి నిధులు రాబట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. విద్యా, వైద్య శాఖల ద్వారా కేంద్రం నుంచి అదనపు నిధులు లభించవచ్చని అంచనా వేస్తున్నారు.

రాకపోకలు, ప్రవేశాలపై నిబంధనలు

సూపర్ సిక్స్ పథకాలకు కేటాయింపులు: గత ఏడాది జూన్?లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేస్తుండటంతో పాటు దీపం-2, అన్న క్యాంటీన్లు ఇప్పటికే ప్రారంభించింది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం భవిష్యత్తు ఆదాయాలను వాడేయటంతో పాటు మూలధన వ్యయానికి ఖర్చు చేయకపోవడంతో ఆర్థిక వ్యవస్థ గాడి తప్పింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉచిత ఇసుక విధానం అమలు చేయడంతో ఆదాయం తగ్గింది. పోలవరం, అమరావతి ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేయడం కొంతమేర ఊరటనిచ్చింది. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నందున బడ్జెట్‌లో అందుకు తగ్గ కేటాయింపులపై కీలకం కానున్నాయి.

తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు వంటి పథకాలను ఈ ఏడాది నుంచి శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయడం సర్కారుకు సవాల్‌గా మారింది. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రమే సాయం చేస్తున్నందున మిగిలిన ప్రాజెక్టులైన హంద్రీనీవా, వెలిగొండ, చింతలపూడి ఎత్తిపోతల, వంశధార, మహేంద్రతనయ, గాలేరు నగరి తదితర ప్రాజెక్టులతో పాటు ఇతర ప్రాజెక్టులకు నిధులు అవసరం ఉంది. ప్రధానంగా ప్రాజెక్టుల నిర్వహణ నిధులు, గోదావరి, కృష్ణా కరకట్టలు, డెల్టా కాలువల ఆధునికీకరణకు ఖర్చు చేయాల్సి ఉంది.

పోలవరం సొరంగాల పనుల్లో కదలిక

భావి అవసరాల దృష్ట్యా పనులు

కుడి కాలువ అనుసంధానంలో కీలకం

టీ మీడియా, ఫిబ్రవరి 23, పోలవరం :

పోలవరం ప్రాజెక్టు పనులు పట్టాలెక్కడంతో ప్రాజెక్టులో కీలక ఘట్టాలకు అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో ప్రధాన డ్యాంతో కుడి కాలువను అనుసంధానించే పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. భవిష్యత్ అవసరాల మేరకు నీటి ప్రవాహ సామర్థ్యం ఉండేలా రెండు సొరంగాల వ్యాసాన్ని వెడల్పు చేస్తున్నారు. గతంలో ఒక్కో టన్నెల్‌ను 10,000ల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యంతో తవ్వారు. ప్రస్తుతం దాన్ని రెట్టింపు చేసేలా పనులు ప్రారంభించారు. గోదావరి వరద జలాలను వినియోగించుకునేందుకు ఇప్పటికే పోలవరం-బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ అనుసంధానంపై ఏపీ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఇందుకు మొదటి దశలో కృష్ణా నది మీదుగా నీటిని ఏదాటించేందుకు పోలవరం వద్ద ఎలాంటి ఎత్తిపోతల అవసరం లేకుండానే ఈ టన్నెళ్ల సామర్థ్యం పెంపు వల్ల లభిస్తుంది.కుడి కాలువ, తాడిపూడి కాలువను వెడల్పు చేసి తరలించే వరద నీటిని బొల్లాపల్లి వద్ద నిర్మించే జలాశయానికి చేర్చాలన్న ఆలోచన ఉంది. కుడి కాలువ అనుసంధానంలో భాగంగా హెడ్ రెగ్యులేటర్, శాడిల్ డ్యాం ఈ, ఎఫ్ ప్యాకేజీలు, జంట సొరంగాలు, వాటి లోపలికి నీటిని మళ్లించి, వెలుపలకు పంపించే ఛానళ్ల నిర్మాణ పనులు చేపట్టారు. వీటితో పాటు రెండు కట్టలు, స్టిల్లింగ్ బేసిన్ నిర్మించి కుడి ప్రధాన కాలువ సున్నా కిలోమీటరు వద్ద ఓటీ రెగ్యులేటర్ ఏర్పాటు చేయాలి. 2027 డిసెంబర్?లోగా ఈ పనులన్నీ పూర్తిచేయాల్సి ఉంటుంది. తద్వారా పోలవరం రిజర్వాయర్‌లో నీటిని నింపిన తర్వాత కుడి కాలువకు గ్రావిటీ ద్వారా మళ్లించవచ్చు. కుడి అనుసంధాన పనుల్లో ఫ్లాంక్ రెగ్యులేటర్, శాడిల్ డ్యాం ఈ, ఎఫ్ పనులు పూర్తికాగా, 62వ ప్యాకేజీ పనులు దాదాపు పూర్తయ్యాయి.

సొరంగాల సామర్థ్యం పెంపు

63వ ప్యాకేజీలో భాగంగా 900 మీటర్ల పొడవున జంట సొరంగాలు తవ్వుతున్నారు. మొదట్లో అనుకున్న దానికంటే సామర్థ్యం పెంచాలని 2021లో నిర్ణయం తీసుకున్నారు. మొదట ఈ పనిని రూ.72.81 కోట్లతో చేపట్టారు. 2019లో అదనపు ధరలు వర్తింపజేసి, రూ.99.28 కోట్లకు అనుబంధ ఒప్పందం కుదుర్చుకున్నారు. తర్వాత టన్నెల్ వెడల్పు కోసం మరో రూ.103.56 కోట్లతో సర్కార్ పాలనామోదం ఇచ్చింది. మొత్తం రూ.204.79 కోట్ల విలువైన పనిలో సగం పూర్తయింది. జంట సొరంగాల తవ్వకంలో మట్టి తీత పనులు 88 శాతం పూర్తయ్యాయి. ఎగ్జిట్ ఛానల్‌లో 425 మీటర్లకు 150 మీటర్ల పని పూర్తయింది. ఎంట్రీ ఛానల్‌లో ఎడమ వైపు దాదాపు పూర్తిచేశారు. కుడి వైపున 108 మీటర్లకు గాను 90 మీటర్ల పని పూర్తయింది. 64వ ప్యాకేజీలో భాగంగా జంట సొరంగాల్లో సగం తవ్వకం పూర్తయింది. 2021లో ఈ జంట సొరంగాల సామర్థ్యం పెంచేలా రూ.107.81 కోట్లతో పాలనామోదం ఇచ్చారు. మొత్తం రూ.221 కోట్ల విలువైన పనుల్లో ఇంకా రూ.140 కోట్ల విలువైన పనులు చేయాల్సి ఉంది.వరద జలాలు వాడుకునేలా : జంట సొరంగాల సామర్థ్యం పెంపుతో ఆ అదనపు పనులకు తాము నిధులు ఇవ్వబోమని పోలవరం అథారిటీ, కేంద్రం మొదటి నుంచీ చెబుతున్నాయి. జగన్ సర్కార్ హయాంలో ఈ పనులకు కూడా నిధులు సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందుకు మళ్లీ డీపీఆర్ కావాలని కేంద్ర జలసంఘం అడిగింది. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టుకు డీపీఆర్ ఆమోద ప్రక్రియ పూర్తైనందున ఇక ఆ దిశగా ప్రయత్నాలు నిలిపివేశారు. రాష్ట్ర అదనపు అవసరాల రీత్యా, వరద జలాలు వాడుకునే లక్ష్యంతో సొరంగాలు తవ్వుతున్నారు.

ఎస్ఎల్‌బీసీ సహాయక చర్యలపై రాహుల్ గాంధీ ఆరా

టీ మీడియా,ఫిబ్రవరి23,ఢిల్లీ:

ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. టన్నెల్ వద్ద జరుగుతున్న సహాయక చర్యల గురించి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీసీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తెలుసుకున్నారు. బాధితులను రక్షించేందుకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఇరువు నేతలు దాదాపు 20 నిమిషాలపాటు మాట్లాకున్నారు. ఘటన జరిగిన వెంటనే మంత్రి ఉత్తమ్ అక్కడికి వెళ్లారని, అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షిస్తున్నారని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆరపరేషన్‌లో పాల్గొంటున్నాయన్నారు. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని రాహుల్ సూచించారు.

విశాఖలో హైకోర్టు బెంచ్

దశలవారీగా ఆందోళనలు

టీ మీడియా, ఫిబ్రవరి 23,విశాఖపట్నం:

విశాఖపట్నంలో హైకోర్టు బెంచ్ కోసం ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ జిల్లాలకు చెందిన న్యాయవాదులు పాల్గొన్నారు. రాష్ట్రంలో అన్ని సౌకర్యాలున్న విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించారు.విశాఖపట్నంలో ప్రిన్సిపల్ హైకోర్టు, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అదేవిధంగా న్యాయవాదుల సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. హైకోర్టు బెంచ్ కోసం చేపడుతున్న కార్యాచరణలో ప్రజలను కూడా భాగస్వామ్యం చేస్తామని విశాఖ బారో అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. 1993 నుంచి ఇందుకోసం ఉద్యమాలు జరుగుతున్నట్లు గుర్తుచేశారు. ఇకపై దీనిపై పట్టు వీడేది లేదన్నారు. దీనికోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి తమ డిమాండ్?ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని సత్యనారాయణ వెల్లడించారు.

మీ ఊరు మాది కాదు

- రెండు మండలాలు, రెండు నియోజకవర్గాలు
- ఓ గ్రామం దీనస్థితి

టీ మీడియా, ఫిబ్రవరి 23, అల్లూరి జిల్లా:

గిరిజన తండాల్లో జీవనాన్ని సాగించే ప్రజలకు మౌలిక సౌకర్యాల కొరత పట్టిపీడుస్తోంది. నూతనంగా రోడ్లు, వంతెనలు, పాఠశాలలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉన్నప్పటికీ ఎన్నికలప్పుడే ఆ హామీలన్నీ గుర్తొస్తాయి కానీ ఇప్పుడు కాదు అనే విధంగా నాయకుల తీరు ఉంది. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇటువంటి వెనకపడిన ప్రాంతాల వైపు చూసే పరిస్థితి ఉండడం లేదు. అల్లూరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంచినీళ్లు, అంగన్?వాడీ కేంద్రాలు, విద్య, వైద్యం మొదలైన సదుపాయాలు ఆమడ దూరంలో ఉన్నాయి. వివరాల్లోనికి వెళ్తే...

ఒకే గ్రామంలో రెండు నియోజకవర్గాలు

అల్లూరి జిల్లాలో రహదారి సక్రమంగా లేని మారుమూల ప్రాంతం సీసీ రహదారికి కుడి పక్కన రాజుపేట, ఎడం పక్కన కొత్త బొర్రంపేట ఉన్నాయి. రాజుపేట రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలంలో ఉండగా, కొత్త బొర్రంపేట పాడేరు నియోజకవర్గం కొయ్యూరు మండలంలో ఉన్నది. అయితే ఈ ప్రాంతంలో రహదారి సక్రమంగా లేక రెండు నియోజకవర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు.

ఇక్కడ ప్రజలు మౌలిక సదుపాయాలైన మంచినీళ్లు, అంగన్?వాడీ, ఆశా కార్యకర్త, వైద్యం రహదారికి దూరంగా ఉన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం కనిపించే నాయకులు మళ్లీ ఎన్నికలు వచ్చే వరకు కనిపించడం లేదని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంగన్?వాడీ సెంటర్ రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న బడదనాంపల్లిలో ఉందని, సుమారు 30 మంది పిల్లలు ఇక్కడికి వెళ్లేందుకు ఇష్టపడడం లేదని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. ఎప్పుడో కట్టిన పాఠశాల భవనం కూడా ఇప్పుడు శిథిలావస్థలో ఉందని కొత్త భవనం నిర్మించాలని ప్రజలంతా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. స్థానికతను కోల్పోతున్నామని ప్రజల ఆవేదన: రెండు మండలాలు రెండు నియోజకవర్గాలు ఒకే గ్రామంలో ఉండటం వలన ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో స్థానికతను కోల్పోతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. సీసీ రహదారి సరిహద్దు లో రెండు గ్రామాలు రెండు మండలాలు రెండు నియోజకవర్గాలుగా ఉండే ఈ ఈ సరిహద్దును భౌగోళికంగా సరిచేసి మౌలిక సదుపాయాలు అందేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రశాంతంగా ముగిసిన గురుకుల పరీక్ష

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :

గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కొరకు 5వ తరగతి విద్యార్థులకు ఆదివారం ప్రవేశ పోటీ పరీక్షలు నిర్వహించారు. వనపర్తి జిల్లాలో మొత్తం 5047 విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా (9) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఈ రోజు జరిగిన పరీక్షకు 4904 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవ్వగా 143 మంది గైర్హాజరు అయ్యారు. 97.17 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు. జిల్లా కలెక్టర్ మర్రికుంట లోని గిరిజన గురుకుల పాఠశాల, బాగవరం తాండా వద్ద అనుస్ జూనియర్ కళాశాల ను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు.

మాజీ మంత్రి సహకారంతో ధ్వజస్థంభం, విగ్రహ పునఃప్రతిష్ట

టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో వైభవంగా శ్రీ సీతారామలక్ష్మణ సహిత వీరాంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణ లో పాల్గొన్నారు రోడ్ల విస్తరణ చేపట్టి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు అని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఆలయాలను, దర్గాలను, మసీదులను వారి మనోభావాలకు అనుగుణంగా నిర్మించడంతో కొత్త సొబగులతో ఆధ్యాత్మిక చింతనతో విరాజిల్లుతున్నాయి ఇది చారిత్రాత్మక ఘట్టం. కన్యాక పరమేశ్వరి ఆలయం అభివృద్ధి కోసం కూడా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విశేష కృషి చేశారు. ఆలయాన్ని ముట్టుకోకుండా కేవలం ధ్వజస్తంభం దేవాలయానికి ఉత్తర భాగం నుండి తూర్పుకు మార్చి దేవాలయాన్ని కొత్త రూపుకు తీసుకోద్దామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంకల్పించారు. అందుకు నూతన వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం కోసం విలువైన భూమిని కేటాయించి ఒక లక్ష రూపాయలు కూడా ఇవ్వడం జరిగింది . మాట ప్రకారం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో ఒకలక్ష రూపాయలు ఇతరత్రా సహాయాలు చేసి గుడి నిర్మాణములో నిరంజన్ రెడ్డి విశిష్టమైన పాత్ర పోషించారని కమిటీ సభ్యులు వివరించారు. మూడు రోజుల పాటు మాజీ మంత్రి పాల్గొని భక్తుల కోలాహలం మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎర్ర.శ్రీనివాసులు, బాలస్వామి, ఆర్.బి. రావిసాగర్, చిత్తారి. ప్రభాకర్, నీల స్వామి వాల్మీకి,బక్క శ్రీనులతో పాటు నాయకులు,గట్టు యాదవ్,వాకిటి.శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్ ఉంగ్లమ్.తిరుమల్ హేమంత్,ముదిరాజ్ ,సూర్యవంశపు. గిరి,ఇమ్రాన్, పోతులపల్లి. బాలరాజు, ముని కుమార్ మునెయ్య తోట శీను తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు చిన్నారెడ్డి అశ్వర్వాదం

టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :

హైదరాబాద్ మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి చిన్న కొడుకు వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. హైదరాబాద్ వనపర్తి డాక్టర్ భగవంతు రెడ్డి కూతురు వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షల తెలిపారు. అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.

బండారి కుటుంబీకులకు భరోసానిచ్చిన మంత్రి సీతక్క

టి మీడియా, ఫిబ్రవరి 23, పినపాక ప్రతినిధి:

రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) పిఏగా పనిచేస్తున్న బండారి సతీష్ తండ్రి సత్యనారాయణ ప్రథమ వర్ధంతిని ఆదివారం మణుగూరు లోని శేషగిరి నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో కలిసి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మేము తోడుగా ఉన్నామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, మణుగూరు, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివలింగ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్సీ

టీ మీడియా,ఫిబ్రవరి23,మేడ్చల్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలో గల గాగిల్లాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయ ప్రాంగణంలో శివలింగ ప్రతిష్టాపన కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దుందిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ,శంభీపూర్ కృష్ణ , గోపాల్ రెడ్డి , కుంటి నాగరాజు , సుధాకర్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ , నల్తూరి కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, అర్కల జీతయ్య, తిరుమలేష్, చౌటి మురళి, అశోక్, లక్ష్మణ్, ఈశ్వర్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

సామినేని నాగమణికి మాజీ ఎంపీ నామ నివాళులు

టీ మీడియా,ఫిబ్రవరి23,ముదిగొండ:

మండల మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సామినేని హరిప్రసాద్ సతీమణి సామినేని నాగమణి శనివారం నాడు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం నాడు ముదిగొండ మండలం, మేడేపల్లి గ్రామంలో సామినేని హరిప్రసాద్ స్వగృహానికి వెళ్లి సామినేని నాగమణి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం హరిప్రసాద్ తో మాట్లాడి పరామర్శించారు. నాగమణి అకాల మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, మోరాంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వర రావు తో పాటు ముదిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు పోట్ల వెంకటప్రసాద్, బంక మల్లయ్య యాదవ్, ధనీయాకుల వీరాస్వామి, కోటి అనంత రాములు, తోటమళ్ళగురు మూర్తి, మల్లెపల్లి శంకర్, కొత్తపల్లి నాగార్జున, వీరబాబు, కొమ్మూరి రమేష్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు

నూతన వధూవరులకు నామ ఆశీర్వాదం

టీ మీడియా,ఫిబ్రవరి23,తిరుమలాయపాలెం:

మండలం, గోపాలపురం వాస్తవ్యులు వున్నాం రత్నాకర్(లేటు)-ఉమ దంపతుల కుమార్తె త్రివేణి వివాహం, నేలకొండపల్లి మండల వాస్తవ్యులు పారుపల్లి మల్లికార్జునరావు-పద్మల కుమారుడు ఫణి చందుతో శనివారం రాత్రి ఖమ్మం కార్పొరేషన్ నాయుడుపేట క్రాస్ రోడ్ లోని పివిఆర్ గార్డెన్స్ లో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

రేణుక ఎల్లమ్మ దేవి వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే

టీ మీడియా, ఫిబ్రవరి 23మేడ్చల్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాలయ్య నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 21వ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఒగ్గు కళాకారుల సంగీత వాయిద్యాల మధ్య అగ్నిగుండం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం నియోజవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరారు. అమ్మవారి 21వ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య నగర్ ప్రెసిడెంట్ నగేష్,ఆలయ కమిటీ అధ్యక్షులు శ్యాంసుందర్, గంగారాం,ప్రేమ్ కుమార్, బాలాజీ, చిన్న,నాగరాజు,హన్మంత్,బుచ్చిరెడ్డి,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, షాకీర్, కృష్ణ యాదవ్, తాఫిక్, చోటు, తదితరులు పాల్గొన్నారు.

తలపై జీలకర్ర బెల్లంతో..

గ్రూప్-2 పరీక్షకు నవవధువు

టీ మీడియా, ఫిబ్రవరి 23, తిరుపతి :

వివాదాలు, గందరగోళ పరిస్థితుల మధ్య ఏపీలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 175 సెంటర్లలో ఈ ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. 92,250 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. దీనికోసం ఏపీపీఎస్సీ ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు చేసింది. అయితే, ఓ నవవధువు తలపై జీలకర్ర బెల్లంతో పరీక్షలకు హాజరుకావడంతో అందరూ ఆసక్తిగా గమనించారు. తిరుపతిలో పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రంలో ఈ దృశ్యం కనిపించింది. తిరుపతికి చెందిన నమితకు ఈరోజు తెల్లవారుజామున వివాహమైంది. ఉదయాన్నే పరీక్ష ఉండడంతో తలపై జీలకర్ర బెల్లం, పెళ్లి దుస్తులతోనే ఎగ్జామ్ సెంటర్‌కు వచ్చేసింది. స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆమెకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. కాగా, రోస్టర్ విధానంలో ఉన్న తప్పులను సవరించాలని కోరుతూ గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థులు రాష్ట్రంలోని పలుచోట్ల ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పరీక్షను వాయిదా వేయమని ఏపీపీఎస్సీని కోరింది. అయితే, రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, గ్రాడ్యుయేట్లకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలు తీసుకోలేమని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. అందుకే ఈ పరీక్షను షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా నిర్వహిస్తున్నట్టు తెలిపింది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

టీ మీడియా, ఫిబ్రవరి 23,మేడ్చల్:

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందడు మరో వ్యక్తి తీవ్రగాయాలపాలైన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దూలపల్లి గ్రామానికి చెందిన దున్నాల నాగవంశీ (22) వృత్తి రీత్యా ప్రైవేట్ ఉద్యోగి. ఆదివారం తెల్లవారు జమున సుమారు 06.45 నిమిషాలకు తన కారులో మియాపూర్ నుంచి గండిమైసమ్మకు బయలు దేరాడు. మార్గ మద్యంలో బౌరంపేట స్నేక్ పార్క్ దగ్గరకు రాగానే గండిమైసమ్మ నుండి ప్రగతి నగర్ కు వెళుతున్న టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీ కొట్టింది. దీంతో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు కాగా కారు డ్రైవింగ్ చేస్తున్న దున్నాల నాగవంశీ అక్కడికి అక్కడే మృతి చెందాడు. కారును వెనక నుండి మరో బైక్ ఢీ కొనడంతో బాచుపల్లికి చెందిన చిట్టూరి వెంకట సురేంద్ర కాలుకు బలమైన గాయాలు అయ్యాయి. చికిచ్చ నిమిత్తం సూరారంలో మాల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పి.సతీష్ తెలిపారు.

జీ-20 సదస్సుకు నిస్వార్థ ఆర్గనైజేషన్

టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :

ఢిల్లీ వేదికగా జరుగనున్న జీ-20 సదస్సుకు నిస్వార్థ ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు కట్రావత్ గణేశ్ ఎంపికయ్యారు. గణేష్ పూర్వం నుంచి పర్యావరణంపై మక్కువతో నిస్వార్థ ఆర్గనైజేషన్ %ఉ% ఎన్ఎస్ఎస్ ఇతర సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న రీత్యా ఫిబ్రవరి 21న హైదరాబాదులో జరిగిన జీ-20 సదస్సు వాలంటీర్ల ఎంపికల్లో సెలెక్ట్ అయ్యారు. పర్యావరణ పరిరక్షణపై వారు ఇచ్చే ప్రాజెక్టును అధ్యయనం చేసి ఢిల్లీ వేదికగా సమర్పించనున్నారు.

ఎమ్మెల్సీ రాజుని కలిసిన దేవాలయ కమిటీ

టీ మీడియా, ఫిబ్రవరి 23, మేడ్చల్:

మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుని చర్చిగాగిలాపూర్ రాజీవ్ గాంధీ శ్రీ శివ సాయి దేవాలయ కమిటీ సభ్యులు ఆదివారం రోజు తన నివాసం యందు మర్యాదపూర్వకంగా కలిశారు. చర్చి గాగిలాపూర్ రాజీవ్ గాంధీ నగర్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, శివాలయం నిర్మాణం కొరకు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుని కలిశారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, సతీష్, పండు, యోగి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

- విపరీతంగా పెరుగుతున్న ఎండలు
- దాహుర్తి తీర్చుకునేందుకు మూగజీవుల , బాటసారులు తిప్పలు

టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :

ఎండాకాలం రానే లేదు. అప్పుడే ఉక్కపోత మొదలైంది. ఉదయం పది గంటలు దాటితే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఎండ తీవ్రత పెరిగింది. సాధారణ ఉష్ణోగ్రత కంటే ఎక్కువే నమోదు కావడం కలవర పరుస్తోంది. ఫిబ్రవరి లోనే ఎండలు మొదలైతే మే వచ్చే సరికి పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళన వ్యక్తమవుతోంది. ఉదయం కొంత చల్లగా ఉంటున్నా. 10 గంటలు దాటగానే భిన్నమైన వాతావరణం నెలకొంటోంది. జిల్లా కేంద్రం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు మధ్యాహ్న సమయంలో ప్రజలు రావడం జరుగుతుంది. కావున దాహుర్తి తీర్చుకోవడానికి ప్రభుత్వ కార్యాలయంలో ఎక్కడ మంచినీరు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పై అధికారులు తక్షణమే స్పందించి వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ కార్యాలయంలో తక్షణమే చలి కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. వేసవి కాలంలో బాటసారుల, ప్రజల, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ప్రధాన కూడలిలు అయిన కలెక్టర్ , ఎస్పీ, ఎమ్మార్వో , ఆర్డీవో, పంచాయతీ రాజ్, కొత్త బస్టాండ్, రాజీవ్ చౌక్ , పాత బస్టాండ్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వంటి ప్రధాన ఏరియాలో స్వచ్ఛంద సంస్థలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చాలి.

భక్తిప్రభత్తులు పెరగడం శుభ పరిణామం

- రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపి

టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాతబజార్ 3వ వార్డ్ నందు శ్రీసీతరామలక్ష్మణ సహిత శ్రీ వీరాంజనేయ స్వామి ధ్వజస్థంభం, విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు స్వామిని దర్శించుకుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పున నిర్మాణం అద్భుతంగా జరిగిందని ఇందుకు కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. రోడ్ల విస్తరణ తర్వాత నూతనంగా రూపుదిద్దుకున్న ఆలయాలు, దర్గాలు, మసీదులు అద్భుతంగా ఉన్నాయని కృషి చేసిన నిరంజన్ రెడ్డి అభినందనీయులు అని అన్నారు. ఆలయం నిర్మించడంతో పాటు రోజు ధూపదీప నైవేద్యాలతో నిత్యం స్వామి వారిని పూజించాలని ఇందుక నా సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. కమిటీ సభ్యులు సాదరంగా రావుల చంద్రశేఖరరెడ్డిని ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన బొడ్రాయి శిలాకు పూజలు నిర్వహించారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, గంధం.పరంజ్యోతి, బండారు.కృష్ణ, డాక్టర్. డ్యానియాల్, సూర్యవంశపుగిరి, సునీల్ వాల్మీకి, ఇమ్రాన్, మునికుమార్, ఆలయ కమిటీ సభ్యులు గోనూరు. వెంకటయ్య, వసంత శ్రీనివాసులు, నీల స్వామి,బాలస్వామి తదితరులు ఉన్నారు.

అధికారుల పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

- ఆదివాసీ పైన దాడి హేయమైన చర్య
- సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ

టీ మీడియా, ఫిబ్రవరి 23,ములుగు బ్యూరో:

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అటవీ శాఖా అధికారులు ఆదివాసీల పైన వరస దాడులకు పాల్పడుతూ ఉన్నారని ఆదివాసీ నాయకులు కొర్స ఉయిక శంకర్, పూనెం సాయి ఆరోపించారు. ఆదివారం అటవీ శాఖా అధికారుల చేత దాడికి గురై గాయాలు పాలైన ఏకన్న గూడెం గ్రామానికి చెందిన కోరం సమ్మయ్య ను పరామర్శించారు. సమ్మయ్య ను, కుటుంబ సభ్యులను పూర్తి వివరాలు అడికి తెలుసుకున్నామని ఆదివాసీ సంఘాల నాయకులు తెలిపారు. అడవికి వెళ్లిన ఆదివాసీ పైన అటవీ శాఖా అధికారులు మూడు ప్రక్కఎముకలు విరిగేలా అత్యంత పాశవికంగా దాడి చేయడం హేయమైన దుశ్చర్య అని మండిపడ్డారు. ఒకవేళ సమ్మయ్య తప్పు చేస్తే శిక్షించడానికి న్యాయ వ్యవస్థలు ఉన్నాయని, కొట్టడానికి అధికారులకు అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే అధికారం ఎవరిచ్చారు అని నిలదీశారు. తనని వదిలేయమని ఎంత ప్రాదేయ పడిన కనికరం చూపకుండా దాడి చేయడం అమానవీయ చర్య అన్నారు. బాధితుడి లుంగీ విప్పి తన మెడకు, మొఖానికి ముసుకు వేసి విచక్షణ రహితంగా దాడి చేసినట్టు బాధితుడు సమ్మయ్య చెప్పినట్టు తెలియజేసారు. ఆదివాసీలు శతా బ్దాలు గా అడవిని కాపాడితే అటవీ శాఖా ఉద్యోగులు కంచే చేను మేసినట్టు అడవిని అమ్ముకుంటున్నారు అని విమర్శించారు. ఈ అమానవీయ ఘటన పైన జాతీయ మానవ హక్కుల కమిషన్ ని, ఎస్సి ఎస్టీ కమిష్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు నాయకులు నర్సింహా మూర్తి, శంకర్, సాయి తెలిపారు. సమ్మయ్య కుటుంబం రోడ్డు పడిందని, నష్టపరిహారం గా 10 లక్షలు ఇవ్వాలని ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు కోరం సమ్మయ్య కు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

తప్పించుకునేందుకు కుంటిసాకులు

- నందిమల్ల అశోక్

టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :

మీ అంతర్గత కలహాలతో సతమతమై.మా మీద అసహనం ఎలా ఎమ్మెల్యే. ప్రజలకిచ్చిన హామీల నుండి తప్పించు కునేందుకు కుంటిసాకులు వెదికితే ఎలా.చీకటి ఒప్పందాలు,వెన్నుపోట్లు మీ అలవాట్లు. మాకు ఆ ఖర్మ పట్టలేదు. మాదంతా ప్రజాసేవ చేయడం పారదర్శకంగా ఉండడం. ఇంకోసారి మా నాయకులను విమర్శిస్తే ఖబర్దార్ మీ బి. టాక్స్ అవినీతి బయటపెడుతాం అనినందిమల్ల.అశోక్జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ అరోపించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల తిరస్కరణకు గురై ప్రజల దృష్టి మళ్లించడానికి మా నాయకులను విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అన్నారు.శుభకార్యాలలో ఎదురుపడితే పలకరించడం సంస్కారం , దాన్ని కూడా విమర్శించడం మీ కుసంస్కారానికి నిదర్శనం.మా నాయకులు చేసిన అభివృద్ధికి మించి అభివృద్ధి చేసి చూయించాలి కానీ కుంటి సాకులు వేతుకుతూ కాలం గడపడం మీ అలవాటుగా, చేతగానితనంగా అవగాహన లేనితనం అనిపిస్తుందని అశోక్ దుయ్యబట్టారు..ఇటీవలి కాలంలో ఐటీ టవర్, ఫాం అయిల్ కర్మాగారం గతములో మానాయకుడు నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి కె.టి.ఆర్ తో శంకుస్థాపన చేసి పరిపాలన మంజూరు ఇప్పిస్తే వాటికి మళ్ళీ శంఖుస్థాపన చేయడం మీ అభివృద్ధా అని అశోక్ ప్రశ్నించారు. వెల్టూర్ దగ్గర ఆరోగ్య ఉపకేంద్రంమోజర్ల శివారులో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వేర్ హౌసింగ్ గోదాములు. పెబ్బేరు నందు వేర్ హౌసింగ్ గోదాములు. నిరంజన్ రెడ్డి సాదించినవి కావా వీటికి మళ్ళీ శంకు స్థాపన చేసి మీరు సాధించినట్లు చెప్పుకోవడం మీకు తగునా.ఈ అభివృద్ధి కార్యక్రమాలు గతములో మంజూరు అయినాయి వాటిని కొనసాగిస్తున్నాం అని చెప్పివుంటే మీకు హుందాతనంగా ఉండేది.ప్రభుత్వం మొదట వీటికి ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసిన మూడు నెలల తర్వాత జి.ఓ ఇస్తుంది ఇవేమీ లేకుండా శంకుస్థాపన చేయడం రైతులను మభ్యపెట్టడం కాదా అని అన్నారు.ఇకనైనా అభివృధి చేసి చూపాలి అని డిమాండ్ చేశారు.

డబుల్ బెడ్రూం కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కు కాలనీవాసుల విజ్ఞప్తి

టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :

డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సురేంద్రబాబు అధ్యక్షతన కాలనీవాసుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో రోడ్లు, వీధిలైట్లు, మంచినీరు తదితర సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ డబుల్ బెడ్రూం కాలనీలో నిజమేనా లబ్ధిదారులు నివాసం ఉండడం లేదని, అద్దెలకు ఇచ్చారని, డబుల్ బెడ్రూంలు అమ్ముకున్నారని, అటువంటి వారిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని చెప్పడం బాధాకరమన్నారు. డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తే ప్రజలు వచ్చి నివాసం ఉంటారని, ఎటువంటి సౌకర్యాలు కల్పించని ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు తిరిగి ఎలా తీసుకుంటారని వారు ప్రశ్నించారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో 11వ బ్లాక్ వరకే మిషన్ భగీరథ నీళ్లు వస్తాయని, మిగతా బ్లాక్ లకు నీటి సరఫరా లేదని, ఉన్న మూడు బోర్లలో నీరు తగ్గిందని, దీంతో ప్రజలు గొడవలు పడుతున్నారని వారన్నారు. సిసి రోడ్లు మంజూరైన ఇప్పటివరకు పని ప్రారంభించలేదని, చాలా సమస్యలు ఈ కాలనీలో ఉన్నాయని వారు గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి అప్పాయిపల్లి, పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించి ప్రజలు డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, వినోద్, తిరుపతయ్య, పెద్ద ఖాజా, సిద్దయ్య, సుధాకర్ రెడ్డి, మోహన్, మైను, శ్రీనివాసులు, సలీం, వెంకటేష్, రాధా, ఆబిద్, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి బూమ్ లయన్ కంపెనీ విరాళం

టీ మీడియా, ఫిబ్రవరి 23, మేడ్చల్:

దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్ రాజీవ్ గాంధీ నగర్ లో నూతన శివాలయం నిర్మాణా నికి విరాళం కొరకు బూమ్ లయన్ కంపెనీ ఎండీ రాజుని దుండిగల్ లోని తమ కంపెనీ సాయి దేవాలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు ఆయన వెంటనే స్పందించి శివాలయం నిర్మాణానికి విరాళంగా లక్ష రూపాయల స్టీల్ మెటీరియల్ ఇచ్చారు ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, శివ సాయి దేవాలయ కమిటీ సభ్యులు, సతీష్, పండు, యోగి లు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఉచిత కంటి శిబిరం

టీ మీడియా, ఫిబ్రవరి 23, అశ్వరావుపేట:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పరిధిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ చైర్మన్ దారా యుగంధర్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే లయన్స్ క్లబ్ కు నాలుగు అవార్డులు రావడం మాకు ఎంతో ప్రోత్సాహం ఇచ్చింది. ఇంకా ఎన్నో కార్యక్రమాలు ఈ క్లబ్బు ద్వారా నిర్వహించే భాగంలో ఈనెల 25న ఉచిత కంటి శిబిరం శ్రీకారం చుట్టింది. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. అదేవిధంగా అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ లేకుండా చికిత్స తక్కువ ధరకు కళ్లద్దాలు అందజేస్తామని తెలిపారు. కంటి వైద్య పరీక్షలు చేయించుకునేవారు. ఈ కార్యక్రమానికి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట అధ్యక్షుడు అంకత మహేష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం ద్వారా కంప చెట్లను తొలగింపు

టీ మీడియా,ఫిబ్రవరి23,మధిర :

మాటూరుపేట , దెందుకూరు ఆర్ అండ్ బి రహదారిలో శ్రమదానం ద్వారా కంపచెట్లను తొలగించిన మాటూరు హై స్కూల్ ఉపాధ్యాయులు ,విద్యార్థులు.మాటూరు పేట నుండి దెందుకూరు వెళ్లే ఆర్ అండ్ బి రహదారిలో కంపచెట్లు విపరీతంగా పెరిగిపోవడం వల్ల వాహనదారులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది.. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నవి. ముఖ్యంగా రాత్రి వేళల్లో విష సర్పాలు దగ్గరకు వచ్చేదాకా తెలియక అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు.ఈ రహదారి గుండా గోసవీడు మర్లపాడు నాగవరపాడు మాటూరుపేట తదితర గ్రామాల ప్రజలు మధిరకు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఉపయోగం లేకపోయింది.ఈ విషయాన్ని మానవత్వంతో గ్రహించిన మాటూరు హై స్కూల్ కి చెందిన సంక్రాంతి శ్రీనివాసరావు గారు మరియు మేడేపల్లి శ్రీనివాసరావు నడుం బిగించి శ్రమదానంలో పాల్గొన్నారు.. ఈ సమాధానంలో వీరితోపాటు కొందరు విద్యార్థులు కూడా మేమున్నాం అని బాధ్యతతో ముందుకు వచ్చారు.. బాధ్యత కలిగినఅధికారులు సమస్యను ఆలకించకపోగా బాధ్యతనేర్పే అధ్యాపకులు శ్రమదానంచేసి రోడ్డుకుఇరువైపులా ఉన్నకంపచెట్లను తొలగించారు.అధ్యాపకులు బాధ్యత ద్వారా శ్రమదానం చేసి రోడ్డుకి ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగిస్తుండటం పట్ల వాహనదారులు అనేక గ్రామాల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ అధ్యాపకు బృందాన్ని విద్యార్థులు అభినందించారు.

కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు గ్రహించారు

- స్థానిక ఎన్నికలలో నత్తాచాటుదాం

టీ మీడియా,ఫిబ్రవరి23,సింగరేణి(కారేవల్లి):

ప్రజలలో బీఆర్ఎస్ అంటే భరోసా ఇచ్చేది గా నమ్మకమని స్థానిక ఎన్నికలలో సత్తాచాటుదామని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ అన్నారు. ఆదివారం కారేపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే వివిధ గ్రామాల్లో పర్యటించారు. గేటురేలకాయలపల్లిలో మాజీ ఎంపీటీసీ ధర్మసోత్ శంకర్ గృహప్రవేశం వేడుక, ఇటివల వివాహం జరిగిన గణితి రామారావు కుమారుడి ని ఆశీర్వదించారు. మోట్లగూడెంలో మృతి చెందిన సూరపాక రాంబాయి సంస్కరణ కార్యక్రమానికి హాజరై రాంబాయి చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. అప్పాయిగూడెంలో పంచ కట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ 6గ్యారంటీలు, 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసగించి అధికారం లోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు గ్రహించి తగిన బుద్ధిచెప్పనున్నారన్నారు. మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నేత కేసీఆర్ మాత్రమే ప్రజల కష్టాలు తీర్చి భరోసా కల్పిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, నాయకులు జడల వెంకటేశ్వర్లు, జర్పల హచ్చు, సాగబోయిన సతీష్, వీరబాబు, నామా శంకర్, జుంకీలాల్, శంకర్, సోమందుల నాగరాజు, జడల కళ్యాణ్, భూక్యా మధు, గణిత ముత్యాలరావు, మూతి కోటేశ్వరరావు, బొల్లి అప్పారావు, వాంకుడోత్ పూర్ణ, భూక్యా కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాదళ్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ

టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :

సేవాదళ్ సంప్రదాయం ప్రకారం ప్రతి నెల చివరి ఆదివారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జింతెందర్ , తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి ,ఆదేశాల అనుసారం జిల్లా అధ్యక్షులు జానకి రాములు అధ్యక్షతన జండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం వనపర్తి డిసిసి కార్యాలయంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఈ యొక్క ప్రోగ్రాం ను ఉద్దేశించి జానకి రాములు ఇతర నాయకులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల రవి, సేవాదళ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ , వనపర్తి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ వనపర్తి వైస్ చైర్మన్ బి కృష్ణ , మాజీ సర్పంచ్ జనార్దన్ , వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ , శ్రీరంగాపురం మండల అధ్యక్షులు రాములు యాదవ్ , కోళ్ల వెంకటేష్ , పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న , వేనా చారి , బాలరాజు , రత్నం నాయుడు , బెక్కరి వెంకటేష్ , రాంజీ నాయక్ , నాయకులు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఐదుగురిపై కేసు

టీ మీడియా,ఫిబ్రవరి23,సింగరేణి(కారేవల్లి):

పేకాట స్థావరంపై కారేవల్లి ఎస్సై ఎన్. రాజారాం ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అ దువులోకి తీసుకున్నారు. రేలకాయలవల్లికి చెందిన వ్యక్తులు పేకాట అడుతున్నారన్న సమాచారంతో పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న 5గురు వ్యక్తులను ఆదువులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుండి రూ. 4700 నగదు, 3 సెల్ పోన్లు, ఒక బైక్ను సీజ్ చేసి శోభన్ బాబు, కొర్స కోటయ్య, భూక్య సురేష్, కుంజా సురేష్, రాజేష్ లపై కేసునమోదు చేసినట్లు ఎస్సై ఎన్. రాజారాం తెలిపారు.

తలసేమియా చిన్నారులకు రక్తదానం

టీ మీడియా,ఫిబ్రవరి23,సింగరేణి(కారేవల్లి):

తలసేమియా తో బాధపడుతున్న చిన్నారులకు సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తం కొరతతో ఇబ్బందులు పడుతున్న తలసేమియా చిన్నారులకు రక్తంను అందించటానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు స్వచ్ఛంధంగా వచ్చి రక్తందానం చేశారు. ఈసందర్భంగా సంకల్ప స్వచ్ఛంధ సంస్థ పౌండర్ ప్రొద్దుటూరు రవిచందర్ మాట్లాడుతూ తలసేమియాతో బాధవడుతున్న చిన్నారుల జీవితాలను కాపాడటానికి రక్తం కొరత లేకుండా చేయటానికి సంకల్ప సంస్థ యువకులు రక్తం దానం చేసేలా చైతన్యం చేస్తుందన్నారు. రక్తదానం పట్ల ప్రజలలో ఉన్న అపోహలు తొలగించటం చేస్తున్నామన్నారు. కారేవల్లిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువకులు ముందుకు వచ్చి రక్తం దానం చేయటం అభినందనీయమన్నారు. తలసేమియా బాధిత చిన్నారులకు రక్తం కొరత రా కుండా సమాజం వారికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు గంగరబోయిన మురళి, జంగా జోగిరెడ్డి, రెంటాల వినోద్, ధనుష్, రామ్కి, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో పేదలను విస్మరించిన బీజేపీ

- ప్రజాసమస్యలపై ప్రజాపోరాటాలు
- చీమలపాడులో రాచర్ల మహాలక్ష్మి వర్ధంతి

టీ మీడియా,ఫిబ్రవరి23,సింగరేణి(కారేపల్లి) :

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలను విస్మరించిందని సీపీఐ(ఎం) కారేవల్లి మండల కార్యదర్శి కే. నరేంద్ర విమర్శించారు. ఆదివారం చీమలపాడులో ఐద్వా నాయకురాలు రాచర్ల మహాలక్ష్మి ప్రథమ వర్ధంతి ని నిర్వహించారు. ఈసంధర్భంగా యనమగండ్ల రవి అధ్యక్షతన జరిగిన సభలో నరేంద్ర మాట్లాడుతూ పేదలకు ఉపాధి కల్పించే ఈజీఎస్ నిధులలో కోత వేశారని, ఉద్యోగ, ఉపాధీ కల్పన బడ్జెట్లో ఊసే లేదన్నారు. రాష్ట్రాల నుండి జీఎస్టీ ఇతర వన్నుల రూపేణా వసూళ్లు చేస్తున్న కేంద్రం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన వాటాను ఇవ్వటంలో పక్షపాతం వహిస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ పెద్దలు ప్రజాసంక్షేమాన్ని మాటలలో తప్ప చేతలలో చూపటం లేదని విమర్శించారు. రాష్ట్రం ప్రారంభించిన ఏ వధకం పూర్తి స్థాయిలో అమలు కాక ప్రజలలో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగి పోతుందన్నారు. రుణ మాఫీ ఆగిందని, రైతు భరోసా అమలులో జాప్యం, లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. సన్నవడ్ల బోనస్ కోసం రై తులు, వ్యవసాయ కూలీలకు రూ.2500 కోసం ఎదురు చూపే తప్ప అమలుపై ప్రభుత్వ పెద్దలు రోజుకో మా ట చెప్పుతున్నావని ఆక్షేపించారు. చీమలపాడు ప్రాంతంలో సీపీఐ (ఎం) పోరాటాలకు రాచర్ల కుటుంబం అండగా ఉందని, వారి ఇల్లు ఉద్యమ కేంద్రంగా బాసిల్లిందన్నారు. రాచర్ల మహాలక్ష్మి తుదివరకు ప్రజాపోరాటాలలో చురుకుగా పాల్గొనరన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక చర్యలపై ప్రజలను సమీకరించి పోరాటాలతో బుద్ధిచెప్పుదామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎరిపోతు భద్రయ్య, అజ్మీర శోభన్, రాసబంటి వుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య, పోతు రాజు చందర్రావు, మాలోత్ హనుమ, మాలోతు శ్రీను, నునావత్ వెంకన్న, రాచర్ల రణధీర్, రాచర్ల రాంబాబు తదితరుల పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి అక్రమణ చేయలేదు

- అధికారుల అనుమతితోనే సేవాలాల్ కార్యక్రమం

టీ మీడియా,ఫిబ్రవరి23,సింగరేణి(కారేపల్లి):

కారేవల్లిలో బీసీ హాస్టల్ కు కేటాయించిన ప్రభుత్వం భూమిని ఏ సామాజిక వర్గం ఆక్రమించలేదని సేవాలాల్ కమిటీ నాయకులు అన్నారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ జయంతిని పోలీస్ క్వార్టర్స్ ఎదురుగా ఉన్న స్థలంలో అధికారుల అనుమతితో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా జరిపామన్నారు. బంజారాలా ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ప్రశాంతంగా ప్రభుత్వ భూమిలో నిర్వహిస్తే దానిని కొందరు వక్రీకరించి ప్రభుత్వ భూమిని అక్రమించినట్లు ప్రచారం చేయటం, అధికారులకు పిర్యాదుచేయటం విచారకరమన్నారు. కులాలు వేరైనా దేవుడు ఒక్కడే అని, కొందరు తమ దైవ కార్యక్రమాన్ని కించవరిచే విధంగా ప్రవర్తిస్తే సహించేది లేదన్నారు. సేవాలాల్ జయంతి కి సహకరించిన వారికి సేవాలాల్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ గోపాల్, ఎల్ హెచ్ పి ఎన్ మండల అధ్యక్షులు అంగోత్ రవి, లైవ్ మండల అధ్యక్షులు బానోత్ కళ్యాణ్, సేవాలాల్ కమిటీ నాయకులు బానోత్ రాములు, భూక్య హర్యనాయక్, బానోత్ శంకర్, ఇస్లావత్ రత్న, తేజావత్

పున ప్రతిష్టలో సొంటిరెడ్డి పున్నారెడ్డి

టీ మీడియా, ఫిబ్రవరి 23,మేడ్చల్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల లేని నగర్ లో శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి వారి పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని కోరారు పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు , కాలనీవాసులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లెల

టీ మీడియా, ఫిబ్రవరి 23, వనపర్తి బ్యూరో :



గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి వివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గోపాల్ పేట్ మండల్ నాయకులు జిల్లెల ప్రవీణ్ రెడ్డి , బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది.

జిడబ్ల్యూఎసి రాష్ట్ర అధ్యక్షుడిగా సత్యం గౌడ్

టీ మీడియా ఫిబ్రవరి 23:ఎండపల్లి:

మండలం గుల్లకోట గ్రామానికి చెందిన సత్యం గౌడ్ ను జిడబ్ల్యూఎసి రాష్ట్ర అధ్యక్షులు గా, జిడబ్ల్యూఎసి అధ్యక్షులు ధోనికేని క్రిష్ణ నియమించారు.ఈ సంధర్భంగా సత్యం గౌడ్ మాట్లాడుతూ.. జి డబ్ల్యూఎసి ఆశయ సాధనలో బలమైన అడుగులు వేస్తూ గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిస్కరిస్తానని. నామీద మీకు వున్నా నమ్మకాన్ని నిలబెట్టుకొని గల్ఫ్ బాధితులకు న్యాయం జరిగేలాపోరాడుతానని నా నియామకానికి సహకరించిన వారందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు.ఈ కమిటీలోఉపాధ్యక్షులు వసంత్రెడ్డి, వెంచిర్యాల, కడారి శ్రీనివాస్, సముద్రాల తిరుపతి, ప్రధాన కార్యదర్శి ధారం సత్తయ్య, గౌరవ ఉపాధ్యక్షులు జాడి మల్లేషం, మధుచిట్ల, కార్యదర్శిదేవిలాల్బుఖ్య ఎగ్జిక్యూటివ్మెంబర్, మెహబూబ్ముచ్చర్ల, లింగాలబాబు, మహేష్పిండిశంకర్, వేముల, బాలరాజ్ గౌడ్, నాగంపేట్, శ్రీనివాస్ ఎల్కపల్లి, సలీమ్ ఖాన్, అనిల్ జింక, నియమించబడ్డారు.

మూడు రోజులపాటు వైన్స్ బంద్..

టీ మీడియా, ఫిబ్రవరి 23, హైదరాబాద్ :

తెలంగాణ మందుబాబులకు ఎదురు దెబ్బ తగిలింది. ఇటీవల బీర్లపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధరలు పెంచగా ఆ షాక్ నుంచి కోలుకోక ముందే మరో షాక్ ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మద్యం దుకాణాలు మూతపడబోతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది ఎన్నికల సంఘం. ఇక ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు తెలంగాణ ప్రభుత్వం ఈ ఆదేశాలను జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ నాలుగు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికల పోలింగ్ ఈనెల 27వ తేదీన జరగనుంది. అందుకే వైన్స్ మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.